**జగిత్యాల ఎమ్మెల్యే** డాక్టర్ సంజయ్‌కుమార్ తండ్రి హన్మంత్‌రావు ఇటీవల మృతిచెందారు. బుధవారం పెద్ద కర్మ కార్యక్రమాన్ని నిర్వహించగా.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరయ్యారు. కేసీఆర్‌ను బీఆర్ఎస్ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ కలిసి స్వాగతం పలికారు. అనంతరం మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, రూరల్ నాయకులతో హన్మంత్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

– సారంగాపూర్, ఏప్రిల్ 10

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలు శిక్ష

వినాయక్‌నగర్, ఏప్రిల్ 10 : డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో పట్టుబడిన ఇద్దరికి కోర్టు జైలు శిక్ష విధించింది. నిజామాబాద్ ట్రాఫిక్ పోలీసులు ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 12 మంది వాహనదారులు మద్యం తాగి పట్టుబడ్డారు. వారికి ట్రాఫిక్ సీఐ వెంకటనారాయణ కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం వారిని బుధవారం కోర్టులో హాజరుపర్చగా నిజామాబాద్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ సయ్యద్ ఖదీర్ 10 వాహనదారులకు రూ.9,800 జరిమానా విధించారు. మరో ఇద్దరు పి.నగేశ్, వి.గంగాధర్‌కు రెండు రోజుల చొప్పున జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారని నిజామాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నారాయణ తెలిపారు.

## రంజాన్ నేపథ్యంలో ట్రాఫిక్ మళ్లింపు

వినాయక్‌నగర్, ఏప్రిల్ 10 : రంజాన్ పండుగ సందర్భంగా నేడు (గురువారం) జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపు చర్యల చేపడుతున్నట్లు సీపీ కల్మేశ్వర్ సింగెనవార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖిల్లా ఈద్గా, బోధన్ బస్టాండ్ ఈద్గా, పూలాంగ్ ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనల నేపథ్యంలో ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ట్రాఫిక్ డైవర్షన్ ఉంటుందని పేర్కొన్నారు. జిల్లా కేంద్రం నుంఇ బోధన్ వైపు వెళ్లేవారు ఆర్టీసీ బస్టాండ్ – రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి మీదుగా శివాజీ చౌక్, గంజ్, అర్సపల్లి నుంచి బోధన్ వెళ్లాలని పేర్కొన్నారు. హైదరాబాద్ నంపచి బోధన్ వెళ్లేవారు మాధవనగర్ బైపాస్ నంపచి కంఠేశ్వర్ బైపాస్, అర్సపల్లి మీదుగా, బోధన్ నుంచి నిజామాబాద్ వచ్చే వారు అర్సపల్లి సర్కిల్ నుంచి కంఠేశ్వర్ బైపాస్ రోడ్డు మీదుగా ధర్నా చౌక్ నుంచి ఆర్టీసీ బస్టాండ్‌కు రావాలని సూచించారు. వాహనదారులు పోలీసులకు సహకరించాలని కోరారు.

## 'కస్తూర్బా'లో దరఖాస్తుల ఆహ్వానం

రుద్రూర్, ఏప్రిల్ 10 : మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో 6వ తరగతి అడ్మిషన్ల కోసం దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు పాఠశాల ఎస్‌వో శ్యామల బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో 40 సీట్లు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తు ఫారంతో పాటు ఆధార్‌కార్డు జిరాక్స్, బొనాఫైడ్, బర్త్ సర్టిఫికెట్, కుల, ఆదాయ, ఆరోగ్య ధ్రువీకరణ పత్రాలు, నాలుగు పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## జిల్లా ప్రజలకు కలెక్టర్ ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు

కంఠేశ్వర్, ఏప్రిల్ 10 : జిల్లా ప్రజలకు కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎండల తీవ్రత లోనూ నియమ నిష్టలతో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టడం అభినందనీయమన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ముస్లింలకు ఈద్–ఉల్–ఫితర్ శుభాకాంక్షలు తెలిపారు.

## మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సు

డిచ్‌పల్లి, ఏప్రిల్ 10 : మండలంలోని ధర్మారం కళాశాలలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. జిల్లా వైద్యారోగ శాఖ సౌజన్యంతో అసంక్రమిక వ్యాధుల నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా.. జిల్లా నోడల్ అధికారి, జిల్లా మానసిక వైద్య నిపుణుడు రవితేజ హాజరై అవగాహన కల్పించారు. విద్యార్థి దశ నుంచే అనేక రకాల మానసిక ఒత్తిడులకు గురవుతున్నారని, పరీక్షల సమయంలో ఒత్తిడి మరింత ఎక్కువవుతున్నదన్నారు. మానసిక ఒత్తిడి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు సంగీత, వెంకటేశ్వర్లు, వేణుగోపాల్, స్వామి, సులోచన, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు మౌలిక వసతులు కల్పించాలి

ధర్పల్లి, ఏప్రిల్ 10 : ఉపాధి హామీ కూలీలకు మౌలిక వసతులు కల్పించాలని ఎంపీడీవో బాలకృష్ణ సిబ్బందికి సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బంది, ఎఫ్ఏలతో బుధవారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రతి గ్రామంలో ఉపాధి పనులను ముమ్మరం చేయాలని, ప్రతిరోజూ కనీసం 175 మందికి పని కల్పించాలని అన్నారు. ఎండల తీవ్రత పెరిగినందున, పని ప్రదేశంలో తాగునీటి సౌకర్యం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. సమావేశంలో ఏపీవో వినోద, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

సారంగాపూర్, ఏప్రిల్ 10 : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రూరల్ పోలీస్‌స్టేషన్ ఏఎస్సై పరమేశ్వర్ అన్నారు. రూరల్ మండలంలోని గుండారం శివారులో పాల్దా–జన్నేపల్లి రోడ్డుపై ద్విచక్రవాహనదారులకు కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పక హెల్మెట్ ధరించాలని అన్నారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ గోపీకృష్ణ, కానిస్టేబుళ్లు అర్జున్, ఆసిఫ్ పాల్గొన్నారు.

**సైబర్‌నేరాలపై..**

ఇందల్వాయి, ఏప్రిల్ 10 : మండలంలోని గన్నారం గ్రామంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు వద్ద సీపీ కల్మేశ్వర్ సూచన మేరకు ఖాతాదారులకు సైబర్‌నేరాలపై పోలీసులు బుధవారం అవగాహన కల్పించారు. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీ, ఆధార్ నంబర్ అడిగితే చెప్పవద్దన్నారు. ఆన్‌లైన్ ద్వారా ఎన్నో మోసాలు జరుగుతున్నాయని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లక్కీడ్రాలు, ప్రైజ్‌ల పేరుతో ఫోన్‌కాల్స్ వస్తే ఆన్‌లైన్‌లో డబ్బులు పంపవద్దని అన్నారు.

# పంటనష్టం నివేదికను అందజేయండి

**జిల్లా వ్యవసాయాధికారి వాజిద్ హుస్సేన్**

సాలంపాడ్ క్యాంప్‌లో వరి పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి వాజిద్ హుస్సేన్

కోటగిరి/ బోధన్ రూరల్, ఏప్రిల్ 10 : వడగండ్ల వానకు నష్టపోయిన పంటల వివరాలను వెంటనే సేకరించి, నివేదిక తయారు చేసి తమకు అందజేయాలని జిల్లా వ్యవసాయాధికారి వాజిద్ హుస్సేన్ సిబ్బందికి సూచించారు. పోతంగల్ మండలం దోమలెడ్గి గ్రామ సమీపంలో, సాలూరా మండలంలోని సాలంపాడ్ క్యాంప్ గ్రామశివారులో వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలను ఆయన బుధవారం పరిశీలించారు. ఉమ్మడి కోటగిరి మండలంలో పంట నష్టం వివరాలను మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరావును అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి కోటగిరి మండలంలో సుమారుగా 500 నుంచి 600 ఎకరాల వరకు పంట నష్టం జరిగినట్లు అధికారులు తెలిపారు. దెబ్బతిన్న పంటల వివరాల నివేదికను ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు. ఆయన వెంట ఏఈవోలు సందీప్, సాయిచరణ్, రైతులు ఉన్నారు.

**పంటనష్టంపై అధికారుల సర్వే**

మోస్రా (చందూర్), ఏప్రిల్10 : మోస్రా మండలకేంద్రంతోపాటు గోపూర్, చింతకుంట, తిమ్మాపూర్, చే నంబర్ తండా లో వ్యవసాయ అధికారి ప్రశాంత్ బుధవారం సర్వే చేపట్టారు. ఇటీవల కురిసిన వడగండ్ల వానకు మండలంలో 90 ఎకరాల్లో నష్టం వాటిల్లినట్లు తెలిపారు. పంట నష్టం నివేదికను ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు.

## మా అమ్మ గొలుసును చోరీచేసింది దవాఖాన సిబ్బందే..

- రోగి కూతుళ్ల ఆరోపణ
- తల్లి మృతి.. అనాథలైన పిల్లలు

లత (ఫైల్)

ఖలీల్‌వాడి, ఏప్రిల్ 10: నగరంలోని సుఖీభవ దవాఖానలోని ఐసీయూలో చికిత్స పొందుతున్న సూర్యనగర్‌కు చెందిన లత (42) మెడలో ఉన్న గొలుసు చోరీ జరిగిన విషయం తెలిసిందే. అయితే అక్కడ పనిచేస్తున్న సిబ్బందే గొలుసును కాజేసినట్లు పేషెంట్ కుటుంబసభ్యులు ఆరోపించారు. ఈ ఘటనపై వన్‌టౌన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు దర్యాప్తు చేపట్టి సీసీటీవీ ఫుటేజీలను సేకరించారు. తమపై దవాఖాన సిబ్బంది దురుసుగా ప్రవర్తించారని, ఎవరికి చెప్పకుంటారో చెప్పుకోండి అని అన్నారని లత బంధువులు ఆరోపించారు. ఇదిలా ఉంటే లత ఆరోగ్యం విషమించి మంగళవారం రాత్రి మృతిచెందడంతో.. తండ్రి కూడా లేని ఇద్దరు కూతుళ్లు అనాథలయ్యారు.

**కరోనాతో తండ్రి మృతి.. క్యాన్సర్‌తో తల్లి..**

నగరంలోని సూర్యనగర్‌కు చెందిన శ్రీనివాస్–లత దంపతులకు ఇద్దరు కూతుళ్లు. సంతోషంగా ఉన్న ఆ కుటుంబాన్ని మొదట కరోనా కాటేసింది. చార్టెడ్ అకౌంటెంట్ వద్ద పనిచేసే శ్రీనివాస్ కరోనాతో మూడేండ్ల క్రితం మృతిచెందాడు. లత బీడీలు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తూనే పిల్లలను చదివిస్తున్నది. మెల్లిగా కోలుకుంటున్న ఆ కుటుంబంపై మరో పిడుగు పడింది. లతకు క్యాన్సర్ అని తేలడంతో అలజడి మొదలైంది. ప్రస్తుతం ఇంజినీరింగ్, డిగ్రీ చదువుతున్న ఇద్దరు కూతుళ్లు.. తమ తల్లిని ఎలాగైనా బతికించుకోవాలని కంటికి రెప్పలా చూసుకున్నారు. ఎలాగైనా తమ అమ్మ ఆరోగ్యం బాగవుతుందనుకొని దవాఖానలో చేర్పిస్తే.. విధి వక్రించడంతో లత మంగళవారం రాత్రి మృతిచెందింది. బంధువులు, కాలనీవాసుల సహకారంతో ఇద్దరు కూతుళ్లు అంత్యక్రియలు నిర్వహించారు. పేదకుటుంబానికి చెందిన ఇద్దరు ఆడపిల్లల మంచి చెడు చూసేవారు లేక కాలనీవాసులు కంటతడిపెట్టారు.

**బీఆర్ఎస్ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి** బాజిరెడ్డి గోవర్ధన్‌ను ఆయన నివాసంలో నవీపేట్ మండలంలోని ఫత్తేనగర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు బుధవారం కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి మద్దతు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధిపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలను వివరించాలన్నారు.

– సారంగాపూర్, ఏప్రిల్ 10

## పాదుకల శోభాయాత్ర

పాదుకలకు మొక్కుతున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

సుభాష్‌నగర్, ఏప్రిల్ 10 : శ్రీ నరేంద్ర మహరాజ్ పాదుకల సందర్శన కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలో పాదుకల శోభాయాత్రను బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొని మాట్లాడారు. కర్ణాటక, మహారాష్ట్ర నుంచి నరేంద్ర మహరాజ్ భక్తులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా భక్తుల భజనలు ఆకట్టుకున్నాయి. పూజలనంతరం తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. జిల్లాకేంద్రంలోని కోటగల్లీలో ఉన్న మార్కండేయ ఆలయంలో ఎంపీ ధర్మపురి అర్వింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వారికి ఆశీర్వాదం, ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తండ్రి, కూతురికి గాయాలు

జక్రాన్‌పల్లి, ఏప్రిల్ 10 : జక్రాన్‌పల్లి ఎన్‌హెచ్ –44 జాతీయ రహదారిపై మేవత్ దాబా వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి, కూతురికి తీవ్రగాయాలయ్యాయి. ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పడకల్ తండాకు చెందిన కోల బాపూసింగ్, తన కూతురితో కలిసి ఆర్మూర్ నుంచి బైక్‌పై వస్తుండగా మేవత్ దాబా వద్ద కంటైనర్ సడెన్ బ్రేక్ వేయడంతో బైక్‌తో ఢీకొట్టారు. ఈ ప్రమాదంతో తండ్రి, కూతురికి తీవ్రగాయాలు కాగా.. స్థానికులు నిజామాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఈద్గాల వద్ద ఏర్పాట్ల పరిశీలన

బోధన్ శివారులోని ఈద్గా వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న కమిషనర్

శక్కర్‌నగర్/ఆర్మూర్ , ఏప్రిల్ 10: బోధన్ పట్టణ శివారులోని నర్సిరోడ్డు పక్కన ఉన్న ఈద్గాలో రంజాన్ సందర్భంగా ఏర్పాట్లు పూర్తి చేశారు. బోధన్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఈద్గాలో పారిశుద్ధ్య పనులతోపాటు, టెంట్లు వేయించి, తాగునీటి సౌకర్యం కల్పించారు. రెండు రోజులుగా చేస్తున్న ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ బుధవారం పరిశీలించారు. ప్రార్థనలకు వచ్చేవారికి అసౌకర్యం కలుగకుండా చర్యలు చేపట్టాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్‌కు సూచించారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని ఈద్గాను మున్సిపల్ సిబ్బందితో కలిసి కమిషనర్ రాజు పరిశీలించారు.

జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో వెలమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జిల్లా సెషన్స్ జడ్జి సునీత కుంచాల, జడ్పీచైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు బుధవారం ప్రారంభించారు. కేంద్రాన్ని ఏర్పాటు చేసిన వెలమ సంఘం ప్రతినిధులను అభినందించారు.

– ఖలీల్‌వాడి, ఏప్రిల్ 10

## విశ్వతేజస్ సంస్థ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు

ఉగాది పురస్కారాన్ని అందజేస్తున్న జడ్పీచైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు

సుభాష్‌నగర్/ ఆర్మూర్ టౌన్, ఏప్రిల్ 10 : విశ్వతేజస్ సంస్థ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న పలువురికి వైస్రాయ్ గార్డెన్‌లో బుధవారం ఉగాది పురస్కారాలను అందజేశారు. జిల్లాకేంద్రంలోని బాల్‌భవన్ పర్యవేక్షకుడిగా మూడు దశాబ్దాలుగా సేవలందిస్తున్న విఠల ప్రభాకర్‌తోపాటు వేద పండితుడు సముద్రాల శ్రీధర్, చింతల గంగాదాస్, భారత్ గ్యాస్ సుమన్ తదితరులను ఉగాది పురస్కారాలతో సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పీచైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు హాజరై మాట్లాడారు.

## బీసీ రుణాల యూనిట్ల పరిశీలన

షాపును పరిశీలిస్తున్న ఎంపీడీవో రాజా శ్రీనివాస్

కమ్మర్‌పల్లి, ఏప్రిల్ 10: మండలంలోని కోనాపూర్‌లో బీసీ రుణాల ద్వారా లబ్ధిదారులు ఏర్పాటు చేసుకున్న యూనిట్లను బుధవారం ఎంపీడీవో రాజా శ్రీనివాస్ పరిశీలించారు. కేజీ తండా కోనాపూర్‌లో తాగునీటి సరఫరాను పరిశీలించి స్థానికులతో మాట్లాడారు. కేసీ తండాలో మంజూరైన అమ్మ ఆదర్శ పాఠశాల వివరాలపై పాఠశాల హెచ్ఎంలతో చర్చించారు.

## పొద్దు తిరుగుడు పంట కొనుగోలు చేయాలని వినతి

కోటగిరి, ఏప్రిల్ 10 : పొద్దు తిరుగుడు పంటను కొనుగోలు చేయాలని కోరుతూ రైతులు తహసీల్దార్ సునీతకు బుధవారం వినతిపత్రం అందజేశారు. కోటగిరి మండలంలో పొద్దు తిరుగుడు పంటను చాలా మంది రైతులు పండించారని, కొనుగోలు కేంద్రం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పంట కోసి 15–20 రోజులు గడుస్తున్నా కొనుగోలు కేంద్రం లేక కుప్పలు అలాగే ఉన్నాయని, వర్షాలకు తడుస్తున్నాయని తెలిపారు. అధికారులు స్పందించి కోటగిరిలో పొద్దు తిరుగుడు పంట కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అంతకుముందు తహసీల్ కార్యాయలం ఎదుట నిరసన తెలిపారు.

## 435 పశువులకు టీకాలు

మాక్లూర్, ఏప్రిల్ 10: మండలంలోని గొట్టుముక్కుల గ్రామంలోని 435 పశువులకు బుధవారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు పశు వైద్యాధికారి ఉమామసాహెర్ తెలిపారు. కార్యక్రమంలో వీఎల్‌వో వినీత, వీఏ అహ్మద్ పాషా, గోపాలమిత్ర సుధీర్, జైల్‌సింగ్, శ్రీను, గంగాధర్, పుష్ప, లక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

**NOTICE**

TO
ASANAI UDAY KUMAR
S/o Sri Asani Ramana
Age: 42 Yrs. Occ: Agriculture,
Permanent Resident of R/o
H.No 8-11/1, Renjal Village, Renjal Mandal,
Nizamabad District-503235
Presently residing at H.No.4-4-75,
NDSL Colony, Shakkarnagar,
Bodhan-503185. Cell No. 9440122715

Take notice that my client Smt K. Lalli Bai W/o Late Eshwar, Age:79 Years. Occ: NSL ex-employee, R/o H.No. 4-5-155, Shakkarnagar, Bodhan Town and Mandal, Nizamabad district was the absolute owner the plot bearing No. 338 in NSL Land bearing Survey No. 697, 700, 701, 702, 703, 704, 705 and part area in Survey No. 690, 695, 696, 698 & 699 situated at Achanpally shivar of Bodhan mandal situated within municipal limits of Bodhan Town & Mandal Dist: Nizamabad, under the jurisdiction of Registration Dist. Nizamabad, Sub Dist: Bodhan, plot area: 36'.0" x 50.0"=180.00 sq feet's or 200 sq yards bounded as East: 33'.0" wide road, West: Plot No:362 of NSL, North: Plot No:339 of NSL, South: Plot No. 337 of NSL and out of her personal needs she offered to sell her above property and you have come forward to purchase the same and executed agreement of sale on unregistered stamp paper dated 19-02-2024 and further agreed to undertake execution of registered sale deed by paying entire sale consideration on 21-03-2024 but you failed to do so. My client is a senior citizen aged 75 years and suffering from ill health and if you don't respond to this within same 7 days, the agreement of sale dated 19-02-2024 will be deemed cancelled and you will be held responsible for all the costs and consequences arising there from.
This notice is consequent to the legal notice sent to you on 31-03-2024.

Date: 10-04-2024
Place: Bodhan

Sd/- P.Lalitha Kamesh
Advocate
H.No.6-4-363, Plot No.73,
Vanasthalipuram, Hyd.
Cell: 7660082769

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.

NT-311823-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ఫోటో అదనపు రుసుము 50/- మాత్రమే.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## దేవుని పేరుతో బీజేపీ రాజకీయం

వేల్పూర్, ఏప్రిల్ 10: దేవుని పేరు చెప్పుకుంటూ బీజేపీ రాజకీయం చేస్తున్నదని నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి అన్నారు. మండలంలోని లక్కోరా గ్రామంలోని ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కార్యకర్తలతో సమావేశంలో మాట్లాడారు. బీజేపీ నాయకులు దేవుని పేరు చెప్పుకుంటూ రాజకీయం చేయడం సమంజసం కాదన్నారు. దేవుడు అందరి వాడన్నారు. ఎంపీ అర్వింద్ గతంలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తానని రైతులను మోసం చేశాడన్నారు. ఇప్పటివరకు బోర్డు ఏర్పాటు కాలేదన్నారు. ప్రజలను మోసం చేసిన అర్వింద్‌కు ఓట్లు అడిగే హక్కు లేదన్నారు.

## రైతులకు పరిహారం అందించాలి

శక్కర్‌నగర్, ఏప్రిల్ 10: అకాల వర్షం, వడగండ్ల వాన కారణంగా పంటలు నష్ట పోయిన రైతులను ఆదుకోవాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమాక్రసీ బోధన్ డివిజన్ కార్యదర్శి పుట్ట వరదయ్య డిమాండ్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వరి, మొక్కజొన్న, పొద్దు తిరుగుడు తదితర పంటలు దెబ్బతిన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎకరానికి రూ.30వేలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు పెట్టుబడి సాయం అందజేయాలని, రుణమాఫీతోపాటు కౌలు రైతులను ఆదుకోవాలని కోరారు. వరి పంటకు రూ. 500 బోనస్, రైతులకు ఎరువులు, పురుగు మందులు ఉచితంగా అందజేయాలని డిమాండ్ చేశారు.

## రెండు బైకుల ఢీ.. ముగ్గురికి గాయాలు

నవీపేట, ఏప్రిల్ 10: రోడ్డుపై ఆగి ఉన్న బైక్‌ను బుధవారం మరో బైక్ అతివేగంగా వచ్చి ఢీ కొట్టిన ఘటనలో మగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం మండలంలోని లక్ష్మీకిసాన్ గ్రామానికి చెందిన చిన్నయ్య గ్రామ సమీపంలో బైక్‌ను నిలుపుకొన్నాడు. అంతలోనే అదే గ్రామానికి చెందిన కాసులు, శ్రీధర్ నవీపేట నుంచి లక్ష్మీ కిసాన్ ఫారం వైపు బైక్‌పై అతివేగంగా వచ్చి ఆగి ఉన్న చిన్నయ్య బైక్ ఢీ కొట్టాడు. దీంతో చిన్నయ్యకు కాలు విరిగింది. కాసులు, శ్రీధర్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. క్షత గాత్రులను చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో నిజామాబాద్ దవాఖానకు తరలించారు. ఈ విషయమై స్థానిక ఎస్సై యాదగిరిగౌడ్ మాట్లాడుతూ ఘటనపై ఫిర్యాదు అందలేదని చెప్పారు.

## తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

కళ్యాపూర్‌లో నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో శంకర్

ఆర్మూర్‌టౌన్/రెంజల్, ఏప్రిల్10: పట్టణంలోని 1, 2 వార్డుల్లో తాగునీటి సరఫరాను మున్సిపల్ కమిషనర్ రాజు బుధవారం సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. కాలనీవాసులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

రెంజల్ మండలంలోని కళ్యాపూర్, కిసాన్ తండా గ్రామాల్లో ఎంపీడీవో శంకర్ పర్యటించారు. పైపులైన్ లీకేజీలు, మోటరు మరమ్మతు చేపట్టి తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని జీపీ కార్యదర్శులకు సూచించారు. నర్సరీలో పెరుగుతున్న మొక్కలు ఎండిపోకుండా నీరు పట్టాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఎంపీవో గౌసొద్దీన్, మండల పర్యవేక్షకుడు శ్రీనివాస్, కార్యదర్శులు నవీన్, సాయిబాబా ఉన్నారు.

## మొబైల్ పాస్‌వర్డ్‌లను ఎవరికీ చెప్పొద్దు

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న షీ టీం సభ్యులు

మాక్లూర్, ఏప్రిల్10: మండలంలోని అమ్రాద్, మాక్లూర్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బుధవారం షీటీం, సభ్యులు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. షీ టీం మహిళా కానిస్టేబుల్ హరిత మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ పాస్‌వర్డ్‌లను ఇతరులకు షేర్ చేయవద్దని అన్నారు. వ్యక్తిగత ఫొటోలను గ్రూప్స్‌లో పంపవద్దని సూచించారు. ఎవరైనా ప్రమాదంలో పడినప్పుడు 1930 కాల్‌చేస్తే పోలీసులు వెంటనే స్పందిస్తారని చెప్పారు. అనంతరం సైబర్ అంబాసిడర్‌గా ఉన్న విద్యార్థులు దినేశ్, అక్షయ, అన్వేశ్ ఆన్‌లైన్‌లో సైబర్ సెక్యూరిటీ, షీ టీం కోర్సు పూర్తి చేసినందుకు వారికి సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో సైబర్ పోలీస్ నాగరాజు, హెచ్ఎం సురేశ్, సైబర్ మెంటర్ లక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ

శక్కర్‌నగర్, ఏప్రిల్ 10: రంజాన్ పండుగను పురస్కరించుకుని బోధన్ పట్టణంలోని ఆజంగంజ్ గాంధీబొమ్మ వద్ద బుధవారం పలు ముస్లిం కుటుంబాలకు లయన్స్ ప్రతినిధులు నిత్యావసర సరుకులను పంపిణీ చేశామని డిస్ట్రిక్ట్ గవర్నర్ వేమూరి లక్ష్మి, రీజియన్ సెక్రటరీ లయన్ లంక రవి తెలిపారు. సుమారు 35 కుటుంబాలకు బోధన్ పట్టణ సీఐ ఎస్. వీరయ్య, బోధన్ ఆర్టీసీ డిపో మేనేజర్ మ